TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 20 ఆదివారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

- రెజీనగర్ ఉపఎన్నిక బరి నుంచి తప్పుకున్న మమత అభ్యర్థి
- కొన్ని గంటలకే నిర్ణయం మార్చుకొని మళ్లీ పోటీ చేస్తున్నట్లు ప్రకటన
- మమత బెనర్జీ పట్టుబట్టడంతోనే వెనక్కి వచ్చిన రబీఉల్ ఆలమ్ చౌదరి
- నందిగ్రామ్‌లోనూ మమత వర్గానికి వరుస ఎదురుదెబ్బలు



ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు రేవంత్ సర్కార్‌పై

హరీశ్ రావు ఫైర్



కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు, భూ సేకరణ, పరిహారం పెరిగింది.. చిన్నదైన తమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం అంచనాలు పెంచారు.. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం కూడా అంచనాలు ఐదింతలు పెంచారు.. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్ సమస్యలను ఎత్తి చూపే వార్తలను కవరేజ్ చేయాలి..సాగునీటి కష్టాలు, ఎల్‌నినో కష్టాలతో మాకు సంబంధం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది..మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ప్రతిపక్ష పార్టీ నాయకులుగా మా బాధ్యతఅని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు.. కాలం తెచ్చిన కరువు కాదు..నీళ్లు, కరెంట్, విషయంలో ప్రభుత్వం చేతులు ఎత్తేసింది..ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.శ్రీశైలం నుంచి తెలంగాణ 84 ఎఎ నీళ్లు వాడుకున్నారని చెప్పారు.. పాలమూరు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా మాత్రమే శ్రీశైలం నీళ్ల వాడుకోవచ్చు.. పాలమూరును పట్టించుకోకుండా పడావు పెట్టారు.. కేవలం కల్వకుర్తి నుంచి 84 ఎఎ ల ఎత్తిపోయడం సాధ్యం కాదు.. 8 ఎఎ లు మాత్రమే కల్వకుర్తి నుంచి ఎత్తిపోశారు.. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎల్లూరు పంపు హౌస్ మోటార్లు సరిగా నడపడం లేదన్నారు. అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు ఎండిపోయేలా..

కీలక బిల్లుపై అమెరికా అధ్యక్షుడి సంతకం

భారత్, చైనాలపై సుంకాలకు ట్రంప్‌కు ఫుల్ పవర్..!



రష్యా, ఇరాన్, చైనా, భారత్ లను ఒకేసారి దెబ్బతీసే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. దాంతో రష్యా, ఇరాన్ లపై ఆంక్షలను విధించేందుకు, వాటితో వాణిజ్యం కొనసాగిస్తోన్న భారత్, చైనాల పై సుంకాల మోత మోగించేందుకు అధ్యక్షుడికి అధికారం దఖలు పడింది.'ద లిండ్సే దించింది. ఇప్పుడు ట్రంప్ సంతకం చేయడంతో చట్టరూపం దాల్చింది. దాంతో భారత్ , చైనా తో సహా 10 దేశాలు ఆంక్షల పరిధిలోకి వచ్చాయి. భారత్ అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై ట్రంప్ సర్కార్ భారీగా సుంకాలు విధించనుంది.ఈ చట్టంపై ఇప్పటికే భారత్ స్పందించింది. రష్యాపై ఆంక్షలను, తమపై సుంకాలను విధిస్తే అమెరికాతో ద్వైపాక్షిక సంబంధాలకు ముప్పు తప్పదని భారత్ హెచ్చరించింది. అమెరికా చర్యను చైనా తిరస్కరించింది. భద్రతామండలి ఆమోదంలేని ఏ చర్యనూ ఆమోదించబోమని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ స్పష్టంచేశారు. ఈ చట్టంతో ట్రంప్‌కు మరిన్ని అధికారాలు లభించినట్లయ్యింది.రష్యా నాయకత్వంపై ఆంక్షలు విధించే అవకాశం దక్కింది. ఇంధన రంగంపై ఆంక్షల విధించవచ్చు. ఇప్పటికే ఉన్న ఆంక్షలను తప్పించుకుంటూ చమురు సరఫరాచేసే నౌకల షాడో ఫ్లీట్‌పైనా ఆంక్షలు విధించడానికి అధ్యక్షుడికి అధికారం దక్కుతుంది. రష్యా చమురు, గ్యాస్‌పై ఆధారపడటాన్ని తగ్గించేలా ఒత్తిడి తెస్తూ భారత్, చైనా వంటి దేశాలపై సుంకాల మోత మోగించే అధికారం ఉంటుంది.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

ప్రజలను కోరిన సీఎం రేవంత్



- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

కర్ణాటకలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అస్వస్థత..!



కర్ణాటక లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దాంతో హుబ్బల్లి లో ముందుగా నిమిగళు మూరుసవిర్మత్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రిసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది.

దానం యూటర్న్


మ్మెల్యే సభ్యత్వ రద్దుపై సుప్రీం కోర్టులో పిటిషన్..!



వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి

కొత్త రూల్!

02



కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం: పేర్ని నాని



తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం

సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శ|ప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిక|అధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికాం సీనిసిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!



బ్రిక్స్ సదస్సు నిర్వహణలో భారత దౌత్యంపై డైరెక్టస్ ప్రత్యేక నివేదిక

పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించడంతో భారత వాదనలకు లభించిన మద్దతు

క్వాడ్‌లో ఉంటూనే బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు 'డైరెక్టస్' ప్రస్తావన

TGTEL/26/A5513
వార్త దీపిక

దానం యూటర్న్.. ఎమ్మెల్యే సభ్యత్వ రద్దుపై సుప్రీం కోర్టులో పిటిషన్..

బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించి అనర్హత వేటుకు గురైన దానం నాగేందంయూటర్న్ తీసుకున్నారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా, ఉప ఎన్నికకు సిద్ధమేనని ప్రకటించిన దానం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అత్యున్నత ధర్మాసనంలో శనివారం ఆయన పిటిషన్ వేశారుఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక్కరోజులోనే మాట మార్చారు. అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని, సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచన లేదని, ఉప ఎన్నికకు సిద్ధమేనని పేర్కొన్న ఆయన శనివారం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తనపై అనర్హత వేటును ఆయన సవాల్ చేశారు. ఖైరతాబాద్ నుంచితన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేస్తూ శుక్రవారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు దానం. కాగా, ఇదే కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇప్పటికే కేవియట్ దాఖలు చేశారు ఆర్టికల్ 191(2) ప్రకారంబీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై రాష్ట్ర హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినట్టు నిర్ధారించింది. ఆయనను అనర్హుడిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, అదే పార్టీలో కొనసాగుతూనే 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆయన కాంగ్రెస్ తరఫున పోటీ చేయడం ద్వారా బీఆర్ఎస్ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్టేనని ధర్మాసనం తేల్చి చెప్పింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23న కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని 2(1)(ఏ)తోపాటు ఆర్టికల్ 191(2) ప్రకారం ఎమ్మెల్యే పదవికి అనర్హుడని ప్రకటించింది.

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!

వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి

2026 అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది

బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి మార్కెట్ ధరకే సిలిండర్ సరఫరా

అక్రమాలను అరికట్టేందుకే ఈ నిర్ణయమన్న కేంద్ర ప్రభుత్వం

ఇప్పటికే 90 శాతం మంది వినియోగదారులు బయోమెట్రిక్ పూర్తి చేశారు

దేశీయ వంటగ్యాస్ (ఎల్పీజీ) వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాయితీ ధరపై వంటగ్యాస్ సిలిండర్లను పొందేందుకు 2026 అక్టోబర్ 1 నాటికి బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణీకరణ (బీఏఏ) ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.అర్హులైన కుటుంబాలకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడటంతో పాటు, గృహ అవసరాల సిలిండర్లు వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అక్రమంగా మళ్లకుండా నిరోధించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. ఆధార్‌తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడం ద్వారా డూప్లికేట్, అనర్హమైన కనెక్షన్లను సులభంగా గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొంది.వినియోగదారులు వివిధ మార్గాల్లో ఈ బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేసే సౌలభ్యం ఉంది. సిలిండర్ డెలివరీ చేసే సమయంలో సిబ్బంది వద్ద ఉండే మొబైల్ యాప్ ద్వారా, లేదా నేరుగా సమీపంలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. వీటితో పాటు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అధికారిక మొబైల్ యాప్‌ల (ఇండేన్‌కు ఇండియన్‌ఆయిల్ వన్, భారత్‌గ్యాస్‌కు హలోబీపీసీఎల్, హెచ్‌పీ గ్యాస్‌కు హెచ్‌పీ పే) ద్వారా కూడా వినియోగదారులు స్వయంగా ప్రామాణీకరణ చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది.ఇప్పటికే బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో సబ్సిడీ వర్తించదు. అటువంటి వారు సిలిండర్‌ను మార్కెట్ ధరకే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 19 నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 90 శాతం మంది, అంటే 27.43 కోట్ల మంది వినియోగదారులు ఇప్పటికే బయోమెట్రిక్ ప్రామాణీకరణను పూర్తి చేశారని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ. 210 వరకు రాయితీ లభిస్తోంది. కేవలం అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ ప్రయోజనం చేకూరేలా చూడటం ప్రభుత్వ ఆర్థిక సుస్థిరతకు అత్యవసరమని కేంద్ర ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది.


కర్ణాటకలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు అస్వస్థత..

రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి అమిత్ షా హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.అనారోగ్య కారణాలవల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టంచేశారు.

కోతలు నివారించకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తాం సబ్స్టేషన్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారాకో.

వార్త దీపిక న్యూస్

విద్యుత్ వేళపాళ లేని కోతలు నివారించకపోతే ప్రత్యక్ష ఆందోళన ' చేస్తామని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ హెచ్చరించారు.మండలం లోని కొత్తకొత్తూరు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద కోతలను నిరసిస్తూ శనివారం రాస్తారాకో నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను ఏఈ కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... విద్యుత్ అప్రకటిత కోతల పట్ల : నిర్లక్ష్యం గా ఉన్నారని ఆరోపించారు. సాగు కు, తాగు కు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కోతలు లేని కరెంట్ × నిరంతరం సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లివైఎస్సార్సీపీ మండల ఉపాధ్యాక్షుడు కాకామాను మల్లిఖార్జున్రావు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్షవర్ధన్, స్వామిదాసు, రాపల్లి కొండలు, మూడు రమేష్, కారంగుల వీరయ్య. ఏపూరి సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, కాళంగి వెంకటేశ్వర్లు, పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.





బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది.పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది.అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది.ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది.అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది.వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

సత్తిరెడ్డి కాలనీలో ఘనంగా వినాయకుని పూజలు, అన్నదానం

సెప్టెంబర్ 19, జనం కోసం:

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సత్తిరెడ్డి కాలనీలో శనివారం వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బాలానగర్, ఫిరోజ్‌గూడ, సత్తిరెడ్డి కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జేకే శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో జేకే శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ ఓబీసీ మోర్చా ఆఫీస్ జాయింట్ సెక్రెటరీ తేజస్విని, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్, మాజీ అధ్యక్షుడు రమేష్, సీనియర్ నాయకులు నవీన్ కుమార్, సురేందర్ రెడ్డి, చంద్రప్రకాష్, జనరల్ సెక్రటరీ సీనన్న, ఓబీసీ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వార్త దీపిక న్యూస్

ఖమ్మం, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.

శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు.భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, .అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

ద

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కృష్ణ నీళ్లను అతి తక్కువ వాడుకున్నదని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణ నీళ్లను అతి తక్కువ వాడుకున్నారు..28 శాతం నీళ్లను మాత్రమే వాడుకున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం, నీటిపారుదల శాఖ మంత్రి విఫలం అయ్యారు..3 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చి.. నీళ్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంకు అప్పగిస్తే నడపడం చేతకావడం లేదు..ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దగా..కృష్ణా నీళ్లను ఈ సంవత్సరం 83 టీఎంసీలు ఆంధ్ర తరలిస్తే.. తెలంగాణ కేవలం 4 టీఎంసీల నీళ్లు వాడుకుంది. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి నుంచి నీటిని తీసుకురావాలి.. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టును ఎండిపోయేలా చేస్తున్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయింది అని అబద్ధాలు చెబుతున్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పటిష్టంగా ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సీపీడబ్లూఆర్ఎస్ సంస్థ స్పష్టం చేశాయి.మేడిగడ్డ కేవలం 7వ బ్లాక్ దెబ్బతింది.. మిగిలిన నిర్మాణాలు బాగా ఉన్నాయని స్పష్టం చేసింది..మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 46,990 కుస్సెకుల ప్రవాహం ఉంది.. 96 మీటర్ల ఎత్తులో ప్రవాహం ఉంది..93 మీటర్లు ప్రవాహం ఉంటే ఎత్తిపోయవచ్చు.. నీళ్లు ప్రవహిస్తుంటే కూడా ఎత్తిపోయవచ్చు అని విశ్రాంత ఇంజనీర్ అధికారులు చెప్పారు..కన్నేపల్లి నుంచి నీటిని ఎత్తిపోస్తే సరిపోతుంది..దానిని తప్పించుకునేందుకు, కేసీఆర్‌కు పేరు వస్తుందన్నారు..దేవాదుల ప్రాజెక్టుపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఒత్తిడి తెస్తే 9 మోటార్లు నడుపుతున్నారు..ఎల్లంపల్లి నుంచి 37 టీఎంసీల నీళ్లు ఎత్తిపోయడానికి కేసీఆర్ అన్ని ఏర్పాట్లు చేశారు.. కానీ 6 ఏీజ నీళ్లు ఎత్తి పోస్తున్నారు.. అక్కడ కూడా కుట్ర చేస్తున్నారు..నీళ్ల విషయంలో కరువుకు కారణం కాంగ్రెస్ నిర్వాకమేనని హరీశ్ రావు అన్నారు.. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నం అని అబద్ధాలు చెబుతున్నారు..

కేసీఆర్ మన రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా మార్చారు..యాదాద్రి నుంచి 4 వేల మెగావాట్ల ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.. కానీ 15 వందల ఉత్పతి అవుతుంది..భద్రాద్రి ప్లాంటు 540 మెగావాట్ల ఉత్పత్తి, కొత్తగూడెం ప్లాంటు 800 మెగావాట్ల ఉత్పత్తి నిలిపేశారు..జ బొగ్గు లేక ఉత్పత్తి ఆగింది.. ముందుచూపు లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు.

అసెంబ్లీలో అన్నీ ఎండగడతామనే..కరోనా సమయంలో కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారు.. అసెంబ్లీలో ఇవన్నీ ఎత్తిచూపుతామని మమ్మల్ని సస్పెండ్ చేశారు.. మేము స్పీకర్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు అని చెప్పినా వినిపించుకోలేదు.. రైతులు రోడ్ల మీదికి వస్తే.. వారు బీఆర్ఎస్ కార్యకర్తలు అని అబద్ధాలు చెబుతున్నారు.. ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టించుకోవడం లేదు.. 38 వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు 1 లక్ష కోట్ల రూపాయలు ఎలా అయిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారపాణహిత ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చినప్పుడు అంచనాలు పెరిగాయి..కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు, భూ సేకరణ, పరిహారం పెరిగింది..చిన్నదైన తమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం అంచనాలు పెంచారు..కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం కూడా అంచనాలు ఐదింతలు పెంచారు.. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి: ప్రజలను కోరిన సీఎం రేవంత్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు.మూడు ప్యాకేజీల్లో పనులువిమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

చింతకాని పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన బిబిపోలీస్ కమిషనర్ సునీల్ దత్

వార్త దీపిక న్యూస్

ఖమ్మం:--సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.

శనివారం చింతకాని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.జజుచీూ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్)లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేయాలని, దర్యాప్తులో వ-ూఖుఎంప్త్ఘుఖును సమర్థవంతంగా వినియోగించి, ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో భద్రపరచాలన్నారు.

"చీూు+=×ణ"(నేషనల్ ఇంటెలిజెన్స్‌జర్) ను తప్పనిసరిగా పాటిస్తూ, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలన్నారు. చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని పేర్కొన్నారు.విద్యార్థులు, యువత, ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, న్యూ/ఖు× మోసాలు, ఫేక్ లింకులు, డిజిటల్ అరెస్టులపై ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న కేసులను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసి, కేసుల డిస్పోజల్‌కు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కేసులో దర్యాప్తు నాణ్యత, ఆధారాల సేకరణ, కేసు డాక్యుమెంటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, వాటిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని,స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, నేరస్తులపై నిఘా, ప్రజలకు భద్రత కల్పించడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

ప్రశాంతంగా వినాయకుని నిమజ్జనం

తాండూర్, సెప్టెంబర్ 19, వార్త దీపిక న్యూస్ :

వినాయక నవరాత్రి సందర్భంగా తాండూర్ పట్టణంలో ఐదు రోజులు భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజా కార్యక్రమాలు ముగించుకొని,భక్తి పరవశ్యం నడుమ వినాయకుని శోభాయాత్ర సాగిస్తూ కూకట్ గ్రామం కాగ్న నది లో మధ్య రాత్రి వరకు వినాయకుల నిమజ్జనం చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల వ్యూహం ఫలించింది అని చెప్పొచ్చు, ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,అధ్యక్షులు నిరజబాల్ రెడ్డి కార్యదర్శి రఘు మాట్లాడుతూ నిమజ్జనానికి సహకరించినటువంటి పోలీసు శాఖ ఎస్సై స్నేహ మేహ్ర డి.ఎస్.పి నర్సింగ్ యాదవయ్య, సిఐ పరమేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి.ఎస్ఐలకు పోలీస్ సిబ్బందికి, రెవెన్యూ శాఖ వారికి,ఫైర్ డిపార్ట్మెంట్ వారికి,విద్యుత్ శాఖ వారికి,మున్సిపల్ శాఖ వారికి, వినాయక మండపాలు నిర్వహించినటువంటి అధ్యక్ష కార్యదర్శులకు, సహకరించినటువంటి భక్తులందరికీ అభినందనలు తెలిపారు.





పసి ప్రాణం అపురూపం

అద్భుతమైన చికిత్స అందించి పసిపాపకు పునర్జన్మనివ్వడం సంతోషం

శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి సెప్టెంబర్ 19 వార్త దీపిక న్యూస్ :

నెలలు నిండకముందే పుట్టిన తమ బాబు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని జగ్గారెడ్డి వద్దకు వచ్చిన తల్లిదండ్రులకు భరోసఇచ్చారు. కేవలం 980 గ్రాముల బరువు ఉండటంతో పాటు లంగ్స్ కూడా డెవలప్ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులను నేనున్నానంటూ వెంటనే ఆ పసిబిడ్డను సంగారెడ్డిలోని శిశు రక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించారు. పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకు పునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది.

ఆసుపత్రికి వెళ్లి అభినందించిన జగ్గారెడ్డి

అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి, డాక్టర్లను ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాపాడి, ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు. సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం, 50 రోజుల చికిత్సకు గాను దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆసుపత్రి యాజమాన్యం బిల్లులో సగం మినహాయింపు ఇచ్చింది.



ఘనంగా వినాయకుని నిమజ్జనం



సంగారెడ్డి, సెప్టెంబర్ 19, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ 30వ వార్డులో కృష్ణ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. గొల్ల ఆంజనేయులు నేతృత్వం లో నిమజ్జన ఏర్పాట్లు జరిగాయి. డప్పు చెప్పులతో చిందులు వేస్తూ సందడి చేస్తూ వినాయక నిమజ్జనం యాత్ర కొనసాగింది. లడ్డూ వేలంలో రూ.20 వేలకు అంజన్న కుమారుడు చరణ్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు బిఆర్ఎస్ వి నాయకులు అఖిల్ పాల్గొన్నారు.



ఉత్సవాల్లో ఉత్సాహం.. సేవలో స్ఫూర్తి..

ఏకదంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

వార్త దీపిక న్యూస్

భక్తి, సేవ, సామాజిక బాధ్యతల సమ్మేళనంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహదేవపురం డివిజన్ దేవేందర్‌నగర్ పోచమ్మబస్తీలో ఏకదంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అనర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. పండుగ వేడుకలను సామాజిక సేవతో ముడిపెట్టి నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారు, ప్రముఖ కవి, గాయకుడు దరువు అంజన్న, జగద్గిరిగుట్ట ఎస్సై అప్పారావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు సతల గోపాల్, దేవేందర్ జేఏసీ అధ్యక్షుడు పిట్ల మల్లేష్, పోచమ్మబస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పటేల్ గోపాల్ గౌడ్ తదితరులు హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తితో పాటు సేవాభావంఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎని పలువురు ప్రశంసించారు. ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ యువతయువత భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అతిథులకు ఘన సన్మానంకార్యక్రమానికల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అడ్వకేట్ శివానంద్, రామాలయం టెంపుల్ చైర్మన్ బండారి శ్రీధర్ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు రాంచందర్, సీనియర్ నాయకురాలు అనీఫా, స్థానిక నాయకులు భాస్కర్, సుంకరి శివకుమార్, సీనియర్ జర్నలిస్టులు సరస్వతి నరేందర్ రాజు, బాన్సువాడ వెంకటేష్, డాక్టర్ ఎల్లంపల్లి నర్సింలు, గణేష్, నరేష్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీరామరాజు, పాండురంగం, నీరుడు శివ, భక్తుల శ్రీనివాస్ గౌడ్, సాయి రాజ్, కామేష్, వజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, సింహాద్రి, వెంకట్ రెడ్డి, దత్తు, దాసు, జానుపుల మల్లేష్, భరత్, చందూ, అభి, విద్యా, చౌడప్ప, ఉల్లాస్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, జీవన్, అనిల్, సాయి నవదీప్, ధనుష్, సాయి, యశ్వంత్ రెడ్డి, లడ్డు, శివ, వంశీ, అలేఖ్య, సాయి ప్రసన్న, శృతి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు. పండుగలో భక్తి.. కార్యక్రమంలో సేవ.. యువతలో సామాజిక బాధ్యత అనే సందేశాన్ని ఏకదంత యూత్ అసోసియేషన్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమం చాటిచెప్పింది.

గంగమ్మ ఓడికి గణపయ్య

బై బై గణేష్ అంటూ సంబరాలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 19, వార్త దీపిక న్యూస్ :

జై శ్రీమన్నారాయణ శ్రీ వైకుంఠపురంలో వినాయక చవితి రోజున ప్రతిష్ట చేసుకున్న మహాగణపతికి ఐదు రోజులపాటు అభిషేకాలు గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటాలు భజనల మధ్యలో ఘనంగా మహాగణపతి నిమజ్జనం చేశారు జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ జగన్నాథ తది ఆరాధన ట్రస్టు, యువ వికాస్ సభ్యులు





టిఆర్ఎస్ లో భారీగా చేరికలు

కవితమ్మకు అండగా ఉంటాం : మహిళలు

సదాశివపేట, సెప్టెంబర్ 19, వార్త దీపిక న్యూస్ :

మండల పరిధిలోని ముబారక్‌పూర్ (బి) గ్రామంలో తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జీ అడ్వకేట్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాజకీయ వివిధ పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు, నాయకురాలు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. కవితమ్మకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం జరిగింది. గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జి. ప్రియా రెడ్డి, మనోజ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణమోహన్, సాయి కాంత్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా జియాన్ చెస్ట్ కేర్ రెండో వార్షికోత్సవం

సంగారెడ్డి, సెప్టెంబర్ 19, వార్త దీపిక న్యూస్ :



శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య సేవలను అందిస్తున్న జియాన్ చెస్ట్ కేర్ రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ కె. సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య కేంద్రం ద్వారా ఆస్తమా, అలర్జీ, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి (సీఓపీడీ), నిద్ర సంబంధిత సమస్యలు, న్యూమోనియా, ఊపిరితిత్తుల వ్యాధులు, దీర్ఘకాలిక దగ్గు, క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్రాంకైటిస్, ప్లూరల్ ఎఫ్యూషన్ తదితర వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ధూమపానం మాన్పించేందుకు ప్రత్యేక సలహాలు, ఊపిరితిత్తుల పునరావాసం, వయోజనులకు ఫ్లూ, న్యూమోకాకల్ టీకాలు వంటి సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంలో నిద్ర పరీక్ష, కఫ పరీక్షలు, పీఎఫ్‌టీ, ఈసీజీ, ఎఫ్ఎన్ఏసీ, బ్రాంకోస్కోపీ తదితర పరీక్షలతో పాటు ప్రయోగశాల, ఔషధ కేంద్రం సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రెండేళ్లుగా ప్రజలకు నాణ్యమైన శ్వాసకోశ వైద్య సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్న జియాన్ చెస్ట్ కేర్ భవిష్యత్తులోనూ మరింత విస్తృతమైన సేవలను అందించేందుకు కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులు, సిబ్బంది, శుభాకాంక్షలు తెలిపిన రోగులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

వినాయక మండపాలను సందర్శించిన వాసు వరగాని

బండారి లేఅవుట్ డివిజన్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

వార్త దీపిక న్యూస్

బండారి లేఅవుట్ డివిజన్‌లో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు వాసు వరగాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన స్వయంగా సందర్శించి, విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో పాటు సీనియర్ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలను ఆయన కలుసుకుని వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, సీనియర్ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వినాయక ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

వార్త దీపిక న్యూస్ :

ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వినాయక ప్రత్యేక పూజా కార్యక్రమంలో శనివారం బీఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంసీడబ్ల్యూఏ సొసైటీ అధ్యక్షులు ఆటో బలరాం, కార్యదర్శి బాలరాజ్, కోశాధికారి పరమేష్, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన వారు శ్రీ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో, శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎంసీడబ్ల్యూఏ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్

వార్త దీపిక న్యూస్

కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ శనివారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం విలేజ్‌లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కూన సాయి చరణ్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్, కూన సాయి చరణ్ గౌడ్‌లను శాలువాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి, బాలరాజు, పెంట రెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరి, రాఘవేందర్ గౌడ్, వంశీ గౌడ్, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం. సాగర్, సుజిత్ రెడ్డి, సురేష్, యశ్వంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కూన నరేష్ గౌడ్, దర్శన్ రెడ్డి, నవీన్ గౌడ్, ఋషి కుమార్, దుర్గయ్య, వాసు, టి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





విమానపురి కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి పూజలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

వార్త దీపిక న్యూస్ :

132వ డివిజన్ (286) పరిధిలోని విమానపురి కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. విమానపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బల్వంత్ రెడ్డి జిట్టా, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం నిర్వహించిన శ్రీ వినాయక స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వినాయక స్వామి ఆశీస్సులతో విమానపురి కాలనీలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి, సమృద్ధులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



నేడు ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

వార్త దీపిక న్యూస్



శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో గల నవోదయ హైస్కూల్‌లో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్, కరస్పాండెంట్ కాసర్ల గిరి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన శిబిరానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. సాదూరామ్ లయన్స్ క్లబ్ హాస్పిటల్, దోమలగూడ, సాయి వైబ్రోనిక్స్ వైద్యుల సహకారంతో ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు నారాయణ, జిల్లా సేవాదళ్ సభ్యులు, జగద్గిరిగుట్ట కన్వీనర్ శ్రీనివాస్, సేవాదళ్ సభ్యులు పాల్గొని ప్రజలకు సేవలందించనున్నారని పేర్కొన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు, క్యాటరాక్ట్ సర్జరీకి గుర్తింపు, ఉచిత కళ్లజోళ్ల పంపిణీ, దంత పరీక్షలు, దంతాల క్లీనింగ్‌తో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాసర్ల గిరి కోరారు. ప్రతి నెల మూడో ఆదివారం ఉచిత వైద్య శిబిరాలతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.

22 ఏ అంశంపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం ను తిప్పికొట్టాలి.

మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి.

వార్త దీపిక న్యూస్

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ను ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో శనివారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 136 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రిజర్వాయర్ ద్వారా నీరు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ లు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, య.వెంకన్న, బొందయ్య. జెర్రిపోతుల సత్యనారాయణ, పాకనాటి కన్నారెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, కొమ్మూరి నరేష్, చెరుకుపల్లి రాజేష్, కర్ల ఆశోక్, ఇరగదిండ్ల నాగరాజు, యడవల్లి నాగరాజు, రాధాకృష్ణమూర్తి,కడియాల నరేష్ వివిధ పంచాయతీల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు.. అధికారుల మౌనం?

ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా చర్యలు శూన్యం.. నష్టం జరిగాకే హడావుడి చేస్తారా?

వార్త దీపిక న్యూస్



గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహదేవపురం, షిరిడీ హిల్స్, శివనగర్, ప్రాగ టూల్స్, మల్లారెడ్డి నగర్, దేవేందర్ నగర్ తదితర ప్రాంతాల్లో అనుమతులకు మించి, కొన్నిచోట్ల అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా షిరిడీ హిల్స్ ప్రాంతంలో 150 గజాల స్థలంలో జీ+2 నిర్మాణానికి అనుమతి పొంది, అదనపు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, నిర్మాణాలు పూర్తయ్యే వరకు మౌనం వహించి, ఏదైనా ప్రమాదం లేదా నష్టం జరిగిన తర్వాతే హడావుడి చేసే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలించి, అనుమతులు, నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించిన భవనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అక్రమ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాడవాడలా ఘనంగా గణనాథుల పూజలు

పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

వార్త దీపిక న్యూస్

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్‌లో శనివారం ఆరో రోజు వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వివిధ బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ సోదరుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు కొలుకుల జైహింద్ డివిజన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీ, పొలాలబస్తీ, న్యూ రాజీవ్ గాంధీనగర్, భూదేవి హిల్స్, మగ్దూంనగర్ బస్తీలలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, కొరిమిళ్ల విట్టల్ గౌడ్, రాయి విఘ్నేష్, విట్టల్ ముదిరాజ్, ఎన్. సాయిలు యాదవ్, జ్యోతి, మైలారం రాజు, మధు, కిషోర్ చారి, మల్లాచారి, ఈ. వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, అంజయ్య యాదవ్, తిరుపతిరావు, హనుమంతు యాదవ్, యాదగిరి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.





పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అంగన్వాడీ కేంద్రాల పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కుత్బుల్లాపూర్ సీడీపీఓ రేణుక

వార్త దీపిక న్యూస్ :

అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని కుత్బుల్లాపూర్ సీడీపీఓ రేణుక సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా రంగారెడ్డినగర్ సెక్టార్ ఆధ్వర్యంలో రంగారెడ్డినగర్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'పోషణ మాసం' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ.. గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గర్భధారణ సమయంలో తగిన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లితో పాటు పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. చిన్నారులకు కూడా సమతుల్య ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం, ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించి, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు రమాదేవి, రాజమణి, లీల, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984